జ్ఞాని డాఁచినట్టిసర్వ
జ్ఞాని నాచనసోమనాథు । స్తుతి యొనరింతున్.

## ప్రతిజ్ఞాదికము.

తే. ఒనరఁగాఁ బంచతంత్రహితోపదేశ
ములను బరికించి వానిలో । వలయు నంశ
ములను గొని కొంతయభినవంబుగను గూర్చి
కృతి యొనర్చెద నీతిచంద్రిక యనంగ.

క. తుదముట్టఁగ నీకబ్బము
పదిలముగాఁ జదివినట్టిబాలుర కొలిం
బొదలును భాషాజ్ఞానము
కుదురుం గొద లేక నీతికుశలత్వంబున్.

---

తే. విద్య యొసఁగును వినయంబు । వినయమునను
బడయుఁ బాత్రతఁ బాత్రతవలన ధనము
ధనమువలనను ధర్మంబు । దానివలన
నైహికాముష్మికసుఖంబులందు నరుఁడు.

ఆ. జరయు మృతియు లేనిజనునట్లు ప్రాజ్ఞుండు.
ధనము విద్యఁ గూర్పఁ । దలఁపవలయు
ధర్మ మాచరింపఁ । దగు మృత్యుచేఁ దల
పట్టి యీడ్వఁబడిన । వానిఁబోలె.

ఆ. నీతి లేనివాని । నిందింత్రు లోకులు
లేదు సేగి లాఁటి । లేక యున్నఁ
గాన మానవుండు । పూనిక నయవిద్య
గడనసేయ మొదలఁ । గడఁగవలయు.

నవభాజనమున లగ్నం
బవు సంస్కారంబు పోలియు నే దటు గావున మా
ణవులకుఁ గథాచ్ఛలంబునఁ
జవి పుట్టఁగ నీతిచయ మొసరఁగఁ దెలిపెదన్.

## —కథా ప్రారంభము.—

గంగాతీరమందు సకలసంపదలు గలిగి *పాటలీపుత్రమను ట్టణము గలదు. ఆపట్టణము సుదర్శనుఁ డను రాజు పాలించుచుండెను. అతఁ డొకనాఁడు వినోదార్థము విద్వాంసులతో పములు జరుపుచుండఁగా నొక బ్రాహ్మణుఁడు—

"పరువంబు గలిమి దొరతన
మరయమి యనునట్టివీనియం దొకఁ డొకఁడే
పొరయించు ననర్థము నా
లు రెఁగినచో వేఱె చెప్పవలయునె చెపుమా."

"పలుసంశయములఁ దొలఁచును
వెలయించు పరోక్షవిజ్ఞానము లో
కుల కెల్ల శాస్త్ర మయ్యది
వలవని దెవ్వనికి వాఁడె యంధుఁడు జగతిన్."

ప్రస్తావవశముగాఁ జదివెను. ఆపద్యములు రాజు విని పుత్రులు మూర్ఖులయి సదాక్రీడాపరాయణులయి తిరుగుచున్న కొడుకులను దలఁచుకొని యిట్లని చింతించె. "తల్లిదండ్రులు నట్లు విని చదువుకొని లోకులచేత మంచివాఁ డనిపించు కొను వాఁడు బిడ్డఁడుగాని తక్కినవాఁడు బిడ్డఁడా! మూర్ఖుఁడు లము తల్లిదండ్రులకు దుఃఖము పుట్టించుచున్నాఁడు. అట్టి

* పాటలీపుత్రమను దీర్ఘమధ్యము గలదు.